## భారతీయ వైద్యం

(8వ పేజీ తరువాయి)

ఆయుర్వేద ఔషధాలను తెలియజేసే సంహితలు మెటీరియామెడికా ఫార్మకోపియా వంటివాని తయారుచేయాలి.

ఔషధముల తయారీకి, శాస్త్రీయమైన పద్ధతులు కల్పించబడాలి.

ఆయుర్వేదంలోని సాంకేతిక పదజాలాన్ని ఆంగ్లంలోకి అనువదించి రెండిటికీ సామ్యం, భేదం స్పష్టంగా చూపగలిగే పుస్తకాలు వ్రాయబడాలి. అవి చదివేవారికి విషయం సుబోధకంగా ఉండాలి.

ఆయుర్వేదాన్ని ప్రభుత్వం, అల్లోపతితోపాటు గుర్తించి దానికి కళాశాలలు, ఆసుపత్రులు నిర్మించాలి, దీనికి తగిన పరీక్షలు ఏర్పాటుచేసి తగిన పట్టాలు ఇవ్వాలి. ఈ శాస్త్రంలో పరిశోధన జరగడానికి అవకాశాలు తగినంతగా కల్పించాలి, అట్టి విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇయ్యాలి.

ఇటువంటి కృషి ఏ ఒక్కరివల్లా జరగదు. ఇందుకు ముందుగా ప్రభుత్వం తరువాత ధనికులు ధార్మికసంస్థలు ఆ తరువాత ప్రజలు దీక్షతో పూనుకోవాలి. ఆనాడే ఆరోగ్యరీత్యా దేశానికి సౌభాగ్యం. ఆరోగ్యవంతులైన ప్రజలు గలిగిన దేశం అన్నివిధాలా ఆరోగ్యంగా ఉండడంలో ఆశ్చర్యమేముంటుంది?

ఓం తత్సత్.

---

## పండక్కి...

(22వ పేజీ తరువాయి)

ఎందుకు బాధ" అంది జెర్కిన్ వెనుకనుంచి చేతుల కందిస్తూ. "చూడండి, ప్యాంటు చొక్కా వాళ్లవి, జెర్కిన్, 'బా' మీవి. ఎంత బావున్నాయో చూసుకోండి అద్దంలో"

"అద్దంలో కాదు వనజం చూసుకోవలసింది, రేపొద్దున ఇంటికెళ్ళి ఓబులుసొరుగులో" అన్నాను. ఇహ శ్రీమతికైనా విషయం చెబితేనేగాని మనస్సు సంత సిమితపడదని.

"ఏమిటండీ" అంది.

"ఇంకా ఇంటి అద్దె యివ్వలేదు వనజం ?"

ఇప్పుడా సంగతి ఎందుకండీ, ఇవ్వకపోతే తర్వాత యిద్దరుగాని, పండుగపూట లోటు బడ్జటు వల్లిస్తారేం. హాయిగా డ్రెస్ చేసుకొని అల్లా తిరిగి రాక. మరి అట్లా అనుకునే వాళ్లు యిది ఎందుకు కుట్టించుకున్నారు" అంది.

వేసిన పథకం చెప్పేశా, ఎవ్వరూ వినకుండా జాగ్రత్తపడి.

అంతా విని "మామూలులాగ కాక, ఈసారి మీకు నచ్చేటట్లుగా బట్టలు కుట్టించి, మీరు తలంటి పోసుకుని రూములోకి వచ్చేసరికి తెప్పించి వుంచి మీకు ఆశ్చర్యం కలిగించాలనుకున్నాం. మరి మీరు నాతోనైనా చెప్పలేదేం ?" అంది నేరం నాదేనన్నట్లు.

అభిమానం అడ్డొచ్చింది - అని చెప్పటం ఎలా ? కిక్కురుమనకుండా వూరుకున్నాను.

"మూడు నెలలు మూడుపదులు తీరుద్దురుగాని. ముందు చక్కగా వున్నాయి బట్టలు, అద్దంలో చూసుకోండి" అంది.

"బాగున్నాయ్ అని నువ్వన్న తర్వాత ఇంకా అద్దంలో ఎందుకు. సరే నీమాట ఎందుకు కాదనాలిలే" అన్నాను వనజాన్ని దగ్గరకు తీసికొంటూ.

"అదేమిటి అద్దంలో చూసుకోమంటే నామొఖంలో చూస్తా" రంది తప్పించుకోవటానికి ప్రయత్నిస్తు.

"అద్దంలో అయితే ఒకవేళ బాగుండకపోతే బాగుండనట్లు కన్పించవచ్చు. కాని ఈ కనుపాపల్లో మాత్రం నేను ఎప్పుడూ బాగున్నట్లే కనుపిస్తాను. అందుకని" అన్నాను.

---

## కలసివుంటే కలదుసుఖం

(28వ పేజీ తరువాయి)

మిగిలినవారిలో అన్నదమ్ములుగా రంగారావు పెరుమాళ్ళు, తోడుకోడళ్లుగా సూర్యకాంతం, హేమలత, రాధగా సావిత్రి, జానకిగా గిరిజ, రఘుగా హరనాథ్ ఎప్పుడూ నటించేటంత ఉత్తమంగా నటించారు.

చిత్రానికి ఉత్తమ హాస్యంతో కూడిన కథే బలం అనే సత్యాన్ని నిరూపించిన సారథీవారు ఉత్తమ కథా చిత్రాలను తీస్తారని ఆశిద్దాం.

—o—

## హైదరాబాద్ మూవీస్ వారి రెండవ చిత్రం

హైదరాబాదు మూవీస్‌వారి ప్రొడక్షన్ నెం. 2. మూడుపంటులు పైగా తయారైంది. అక్టోబరులో, సి. యస్ రావుగారి దర్శకత్వాన విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. జగ్గయ్య, జమున, రమణారెడ్డి, సూర్యకాంతం, గుమ్మడి (గెస్టు) హేమలత, కాంతారావు, చలం' హరనాధ్, పద్మనాభం, చదలవాడ' రాజశ్రీ, సూర్యకళ, పార్వతి. కృష్ణవేణి, పద్మినీ ప్రియదర్శిని, మొదలగువారు నటించే యీ చిత్రాన్ని ఆంధ్ర దేశంలో ప్రీమియరువారు విడుదల చేస్తున్నారు.


దగ్గు నివారిణి

తిరగపెట్టకుండా దగ్గును యిప్పుడే నిర్మూలించండి. ఖరీదు రు. 157–15, ట్రియల్ 12—13.

చెవుడు

పూర్తి కోర్సుద్వారా చెవుడు పూర్తిగా నయమగును. పూర్తి కోర్సు రు. 147–15, ట్రియల్ రు 17–87 న.పై. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Dr. SHERMAN,

181. R. N. Guha Road, Calcutta-28